...పాతికేండ్ల సారస్వత సేవ...

# మిసిమి

చింతనాత్మక సారస్వతం



మాసపత్రిక నవంబరు, 2014 ₹ 25

# మిసిమి

మాసపత్రిక

**"All that we are is the product of what we have thought"**

***- Dammapada.***

**సంపుటి 25** **నవంబరు 2014** **సంచిక 11**



*ప్రధాన సంపాదకుడు*

చెన్నూరు ఆంజనేయ రెడ్డి

*సంపాదకుడు*

వల్లభనేని అశ్వినీకుమార్

*సహాయ సంపాదకుడు*

కాండ్రేగుల నాగేశ్వరరావు

*సాంకేతిక సహాయకులు*

పడవల ఉమాశంకర్, దేవళ్ల శంకర్

చేపూరి రమేష్, మహమ్మద్ కుర్రాముద్దీన్ జీ షాన్

సారిక నిర్మల, వేముల రాణి, వెల్దండ రమేష్

*సంస్థాపక సంపాదకులు*

**రవీంద్రనాథ్ ఆలపాటి**



Printed & Published by

**Bapanna Alapati**

at **Kala Jyothi Process Pvt. Ltd.,**

1-1-60/5, R.T.C. 'X' Roads,

Musheerabad, Hyderabad - 500 020.

Ph. 040-27645536

E-mail : misimi_monthly@yahoo.in

www.misimimonthly.com

e-magazine : www.kinige.com/misimi

ప్రతి : ₹ 25 సంవత్సరానికి : ₹300

విదేశాలకు ప్రతి : $ 2.50 సంవత్సరానికి : $ 25

(Library of Congress Control Number)

LCCN 91-903060


## ఈ నెల...


కమ్మతెమ్మెరలు ........ 5

కమ్మని కవితల మేస్త్రి – దేవులపల్లి కృష్ణశాస్త్రి ........ 7

*– ప్రొ. రావినూతల సత్యనారాయణ*

భారతదేశంలో వికాసోద్యమం – రాజా రామమోహన్ రాయ్ ........ 15

*– కనుపర్తి విజయబక్ష్*

ప్రకృతి చిత్రకారుడు – వరాహగిరి వెంకట భగీరథి ........ 20

*– ఎన్.వి.పి.యస్.యస్. లక్ష్మి*

ఇద్దరు మిత్రులు ........ 23

*– చాట్ల శ్రీరాములు*

ఎక్కడికీ మానవ యానం? ........ 31

*– రావిపూడి వెంకటాద్రి*

మనకు తెలిసిన రవీంద్రనాథ్ వేరా? ........ 37

*– నరిసెట్టి ఇన్నయ్య*

నమ్మకం నిలబెట్టాము ........ 40

*– రవీంద్ర స్మృతి*

జపాకుసుమాలు – 5 ........ 46

*– గొల్లపూడి మారుతీరావు*

కడప జానపద కళలు ........ 52

*– కుమ్మెత లక్ష్మినారాయణ రెడ్డి*

ఘర్షణా తత్త్వం – ఆఫ్రికా కవిత్వం ........ 59

*– ముకుంద రామారావు*

విలువల పరివర్తనంలో– మహాభారతం ఒక మైలురాయి ........ 66

*– మూలం: ఐరావతీ కార్వే, అనుశీలనం: ఆలపాటి రవీంద్రనాథ్*

తిరుమల దోపిడీకి – గోవా గవర్నరు? ........ 72

*– డా॥ దేవిరెడ్డి సుబ్రహ్మణ్యంరెడ్డి*

వెంకటగిరి ఆణిముత్యం – బాలారద్ కాళప్ప ........ 79

*– ఈతకోట సుబ్బారావు*

సి.యస్.రావుతో మాటా మంతి ........ 84

***– మిసిమి***

లేఖా సాహిత్యం ........ 90

*– సామల సదాశివ*

ప్రబంధాలలో ప్రజాజీవితం (ఆంధ్రదేశం) ........ 93

*– ఆచార్య బేతవోలు రామబ్రహ్మం*

పుస్తక పరిచయం ........ 94

బాపు బాట ........ 96

*– వోలేటి పార్వతీశం*


*ముఖచిత్రం* : మేఘ మల్హార్

*రెండవ అట్ట* : శ్రీ రాగం (సైంధవ)

*మూడవ అట్ట* : శ్రీ రాగం (గోద మల్హార్)

*నాల్గవ అట్ట* : మాల్కోస్ రాగం ...

బషోలి చిత్రాలు


*వివరాలు 50వ పుటలో...*



### కమ్మని కవితల మేస్త్రి

# దేవులపల్లి కృష్ణశాస్త్రి

*– రావినూతల సత్యనారాయణ*

**ప్రవేశిక :**

తెలుగు సాహిత్యంలో కొందరు కవులు యుగకర్తలుగా ప్రకాశిస్తూ ఉంటారు. వారి కవితా చైతన్యం సాహిత్య మార్గాన్ని తీర్చి దిద్దుతుంది. అటువంటి మహా కవులలో దేవులపల్లి కృష్ణశాస్త్రి గారు ప్రముఖులు. తెలుగులో కాల్పనిక చైతన్యానికి నాయకుడాయన. కృష్ణశాస్త్రిగారి కవితా ప్రయోగ విలువలను వివేచించటానికి పాశ్చాత్య సాహిత్యంతో, విశేషించి, ఆంగ్ల సాహిత్యంలో ప్రవర్తిల్లిన కాల్పనికోద్యమం స్వరూప స్వభావాలను అధ్యయనం చేయుట ఆవశ్యకం. ఎందుకంటే, వాటి ప్రాతిపదిక మీద కృష్ణశాస్త్రిగారి కవితా ప్రయోగాలను పరిశీలించాలి.

**శాస్త్రి గారి జీవితవిశేషాలు :**

కృష్ణశాస్త్రిగారు దేవులపల్లి వంశీయుడు. ఈ వంశీయులు చంద్రపాలెం గ్రామంలో తరతరాల నుండి నివసిస్తున్నారు. ఆ గ్రామానికి దగ్గరలో నున్న పిఠాపురం సంస్థానంలో రెండు దశాబ్దాలకు పైగా వంశ పారంపర్యంగా ఆస్థాన కవులు. కృష్ణశాస్త్రి తమ తాత గారింట్లో, పిఠాపురంలో 01-11-1897న జన్మించారు. ఆయన తండ్రి తమ్మన్న శాస్త్రి అని పిలువబడే వేంకటశాస్త్రి, తల్లిసీతమ్మ. ఆయన తండ్రి వేంకటశాస్త్రి, పెదతండ్రి సుబ్బరాయశాస్త్రి పిఠాపురం మహారాజా గంగాధరరావుగారి ఆస్థానకవులు, మహాపండితులు, దేవులపల్లి సోదర కవులుగా ప్రసిద్ధులు, బహు గ్రంథకర్తలు. సుబ్బరాయశాస్త్రిగారు *రావు వంశ ముక్తావళి* అనే గ్రంథాన్ని సంస్కృతంలో వ్రాసి ప్రభువులు గంగాధర రామారావుగార్కి అంకితమీయగా, ప్రతిగా ఆ మహారాజు తన సింహాసనాన్నే ధారవోసి, శాస్త్రిగారిని సింహాసనా విస్తృతులను గావించి, స్వయంగా వింజామరలు వీచి సేవించారుట! గౌరవం పొందిన సుబ్బరాయశాస్త్రి గారు సింహాసనాన్ని మహారాజుకే తిరిగి సమర్పించి మాన్యులైనారు.

సుబ్బరాయశాస్త్రి (కృష్ణశాస్త్రిపెదతండ్రి)కి ముగ్గురూ కూతుర్లే కాబట్టి కృష్ణశాస్త్రిగారొకరే వంశోద్ధారకులు. కృష్ణశాస్త్రిగారి ప్రాథమిక విద్యాభ్యాసం చంద్రపాలెంలోనే జరిగింది. కృష్ణశాస్త్రిగారి నాన్నగారు, పెదనాన్నగారు, షష్టిపూర్తి కాకుండానే కాలధర్మం చెందారు. అందుచేత కృష్ణశాస్త్రిగారు విజయనగరంలో ఉంటున్న తమ పెద్దబావ గారి వద్దకు చేరి హైస్కూలు చదువు ప్రారంభించారు. ఆ సమయంలో కవితా వైతాళికులైన గురజాడ అప్పారావుగారిని తరుచు కలిసే భాగ్యం శాస్త్రిగారికి లభించింది.

కృష్ణశాస్త్రిగారు 1918వ సంవత్సరంలో పిఠాపురం, కాకినాడల్లో విద్యాభ్యాసం పూర్తిచేశారు. తర్వాత, పెద్ద బావగారి కుమార్తెనే వివాహం చేసుకొన్నారు. 1919లో తల్లావఝ్ఝల శివశంకర శాస్త్రి స్థాపించిన *సాహితీసమితి*లో సభ్యులైనారు. ఆ రోజుల్లో కృష్ణశాస్త్రిగారితో పాటు విశ్వనాథ సత్యనారాయణ, అడవి బాపిరాజు, నండూరి సుబ్బారావు, చింతా దీక్షితులు, కొడాలి ఆంజనేయులు మొదలగు వారు *సాహితీసమితి*లో సభ్యులుగా ఉండేవారు.

కృష్ణశాస్త్రిగారు వ్యావహారికభాషా ఉద్యమం, బ్రహ్మసమాజోద్యమాల ప్రభావానికిలోనైనారు. కొంతకాలం కాకినాడ, పెద్దాపురం హైస్కూళ్ళలో ఉపాధ్యాయులుగా పనిచేశారు. అయితే, ఆకాలంలో వ్రాసిన పాటలు సంప్రదాయవాదులకు గిట్టలేదు. *ధర్మ సాధన* అనే పత్రికలో రాజావారికి వ్యతిరేకంగా కొన్ని వ్యాసాలు వ్రాశారు. ఆకారణాన రాజాగారి ఆగ్రహానికి గురై ఉద్యోగాన్ని కోల్పోవుటయేగాక సంఘ బహిష్కరణకు సహితం గురైనారు. రాజా వారు కృష్ణశాస్త్రికి తండ్రుల నాటి నుండి వస్తున్న వార్షికం నిలుపుచేశారు. స్వేచ్ఛా ప్రియుడైన శాస్త్రిగారు

అహంకార, నిరంకుశాలు సహించలేకపోయారు. ఇదేకాలంలో శాస్త్రిగారి భార్య మరణించింది. శోకావేశంతో *కన్నీరు* అనే ఖండకావ్యాన్ని రచించారు. ఆ ఖండకావ్యం 1923 డిసెంబరు నెల *భారతి*లో ప్రచురింపబడింది.

తర్వాత కాలంలో సంఘ సంస్కర్త గాడేపల్లి వారి కుమార్తె రాజహంసను పెళ్ళాడారు. మామగారి ప్రోత్సాహంతో సహాయనిరాకరణోద్యమంలో కొంతకాలం పనిచేశారు. వేంకట పార్వతీశ్వర కవులు 1922 లో రచించిన *ఏకాంత సేవ* అనే కావ్యానికి కృష్ణశాస్త్రిగారి చేత పీఠిక వ్రాయించారు. ఆ పీఠికలో "నవ్య కవులకు స్వేచ్ఛ ప్రాణం, వీరు ప్రాణమైనా కోల్పోవుదురు గాని శృంఖలములు ధరింపరు. వీరికి ప్రాణముకన్నా గానము తీపు" అంటూ శాస్త్రిగారు తనకు ప్రాప్తించిన విపత్తును ప్రతిక్షేపిస్తూనే నవ్యులమార్గాన్ని నిర్దేశించి చూపించారు. ఒక విధంగా ఈ పీఠిక మొత్తం భావ సాహిత్య ప్రస్థానానికే ముందు మాటగా గుర్తించబడింది.

కృష్ణశాస్త్రిగారు తాను రచించిన ఖండకావ్యాలు చేర్చి 1925 లో *కృష్ణపక్షము* అనే పేరుతో *సాహితీసమితి* తరుపున ప్రచురించారు. తల్లావజ్ఝల శివశంకరశాస్త్రిగారి *సింహావలోకనం* అనే పరిచయ వాక్యాలతో ఈ గ్రంథం పాఠకుల ముందుకు వచ్చింది. ఈ కావ్యాన్ని కృష్ణశాస్త్రిగారు సూర్యారావు బహద్దూర్ వారికే అంకితమిచ్చారు.

కృష్ణశాస్త్రిగారికి ఉద్యోగం పోవడం ఒక విధంగా ఆంధ్ర సాహిత్యలోకంలో నూతన శకారంభానికి దోహదం చేసింది. తర్వాత పది సంవత్సరాలకాలం పాటు కృష్ణశాస్త్రిగారు కావ్యగానం చేస్తూ ఆంధ్రదేశమంతటా తిరిగారు. తన కవితలతో పాటు తోటి భావకవుల కవితలుగూడా గానం చేస్తూ భావకవిత్వాన్ని ఉద్యమ రూపంలోకి మార్చారు. ఆ స్ఫూర్తి యువకుల హృదయాలను అమితంగా ఆకర్షించింది. విశ్వ ప్రేయసిని తన వచోబంధంలో నిలిపి పాడిన *ఊర్వశి* ప్రపంచ సారసత్వంలోనే ఆమె పేరుతో వచ్చిన అనేక ప్రేమ కావ్యాలలో మకుటాగ్రమణిగా భాసిల్లింది. *ప్రవాసము, ఊర్వశి* కావ్యాలను 1929లో *జ్వాల* పత్రిక నడుపుతున్న ముద్దుకృష్ణ అచ్చువేశారు. 1933-1941 మధ్యకాలంలో కృష్ణశాస్త్రిగారు కాకినాడ పి.ఆర్.కాలేజిలో ఆంధ్రో పన్యాసకులుగా పనిచేశారు. 1942లో *నవ్య సాహిత్య పరిషత్తు* అధ్యక్షులుగా ఎన్నికైనారు. 1942లో మద్రాసు చేరి సినిమాల్లో పాటలు వ్రాయడం మొదలెట్టారు. 1947లో మల్లీశ్వరికి మాటలు, పాటలు వ్రాశారు. 1957 నుండి కొంతకాలం ఆకాశవాణి హైదరాబాదు కేంద్రంలో సాహిత్యకలాపాల ప్రయోక్తగా పని చేశారు. 1964లో శాస్త్రిగారి స్వరపేటికలో కాన్సర్వ్యాధి సోకి ఆపరేషన్ తరువాత గళం మూగపోయింది. గొంతు మూగపోయినా ఆయన మానసికంగా ఎంతో ఉత్సాహంతో జీవించారు. కవితా వ్యాసంగం మానలేదు. ఆ సమయంలో రచించిన పాటలే *కృష్ణరజని* గా పేరుగాంచాయి. సాహిత్యాభిమానులందరిని దుఃఖసాగరంలో ముంచి కృష్ణశాస్త్రిగారు 24-02-1980వ తేదిన గంధర్వలోకం వెళ్ళిపోయారు.

**కృష్ణశాస్త్రి సాహిత్య ప్రస్థానం :**

చిన్నతనంలోనే ప్రారంభమైన రచనావ్యాసంగం, చివరి వరకు కొనసాగించారు కృష్ణశాస్త్రిగారు. అరువదేండ్ల సుదీర్ఘకాలంలో ఆయన కలం నుండి వెలువడిన రచనలలో భక్తిగీతాలు, నాటికలు, యక్షగానాలు, వ్యాసాలు, వచన రచనలు, లలిత గీతాలు, సినిమాపాటలు ... ఇలాఎన్నో! ఎంతో వైవిధ్యం గోచరిస్తుంది శాస్త్రిగారి రచనల్లో. భిన్న ప్రక్రియల్లో ఆయన పూర్ణ వ్యక్తిత్వం మనకు సాక్షాత్కరిస్తుంది. కృష్ణశాస్త్రిగారి సమగ్రసాహిత్యానికి కేంద్ర సాహిత్య అకాడమీ, న్యూఢిల్లీ వారు 1978లో తమ జాతీయ పురస్కారాన్ని ప్రకటించారు. ఇటీవలనే కృష్ణశాస్త్రిగారి రచనలన్నీ విశాలాంధ్ర వారు 5 సంపుటములుగా ప్రచురించారు. ఆ సందర్భాన్ని పురస్కరించుకొని కృష్ణశాస్త్రిగారి సాహిత్యాన్ని గూర్చిన వివరణాత్మక వ్యాసం పాఠకుల ముందుంచడమైనది. ఈ ప్రయత్నాన్ని పాఠక మహాశయులు హర్షిస్తారని, ఈ సమీక్ష వారిని మూల రచనల వైపు ఆకర్షిస్తుందని ఆశిద్దాం.

సమగ్ర రచనాసంపుటాలలోని *మొదటి సంపుటము*లో మూడు ఖండకావ్యాలు - *కృష్ణపక్షము, ప్రవాసము, ఊర్వశి* ఉన్నవి.

ఆంధ్ర సాహిత్యంలోని నవ్య కవితోద్యమానికి నూతన చైతాన్యాన్నిచ్చి కొత్త ఊపిరి నూదిన కావ్యం *కృష్ణపక్షం.* ఇదే వరుసలో ఆ తర్వాత రచింపబడిన రచనలు *ప్రవాసము, ఊర్వశి. కృష్ణపక్షం* మొదటిసారి 1925లో ప్రచురితమైనది. ఈ ఖండకావ్యంలో దాదాపు 58 కవితా ఖండికలున్నవి. దేనికిని కృష్ణపక్షమను పేరు లేదు. ఐనా ఈ కావ్యానికి కృష్ణపక్షమనే పేరు చాలా అర్థవంతమైనది. కృష్ణపక్షం

విషాదానికి సంకేతం. కవిత్వము విశేష భాగం కరుణారసాత్మకం. కవి రచనల్లో అంతటా ఒక విషాదఛాయ అలముకొని ఉంటుంది. సంప్రదాయ కవిత్వపు శృంకలాలతో విసిగిపోయి నూతనత్వాన్ని కోరుకొనే యువహృదయాలకు *కృష్ణపక్షం* ఒక కొత్తదారిని చూపింది. కృష్ణపక్ష కవిత్వం పై అనుకూలంగాను, ప్రతికూలంగాను విమర్శలు చెలరేగి సాహిత్యరంగంలో సంచలనాన్ని సృష్టించాయి.

కృష్ణశాస్త్రిగారి కవిత్వం రెండు ప్రవాహాల సంగమం. ఒకటి భాషకు సంబంధించినది. రెండవది ఆలోచనకూ వ్యక్తిత్వానికి సంబంధించినది. తెలుగుభాషా, దాని నుడికారపు సొంపులూ, తరతరాలుగా ఆయనరక్తంలో జీర్ణించుకు పోయాయి. "శబ్దానికి ప్రాణమే కాదు, పక్షాలు ఉన్నాయి. ఒక శబ్దాన్నీ, మరొకశబ్దాన్నీ ఒక ధోరణిలో కలిపి, ఒక విలక్షణమైన గానం పుట్టించి, దాని రెక్కల మీద కూర్చోబెట్టి, ఎట్టి దూరానుభవాలైన అందజేసి, ఎంత దూరలోకాలైనా కనపరచి విహరింపజేస్తూ, వెనకాల వున్నవేవో స్ఫురింపజేసే శక్తి ఒకటి ఉంది. అది నన్నయది ..." కృష్ణశాస్త్రి కవితాశైలి మీద నన్నయ్య ప్రభావం హెచ్చుగా ఉన్నట్లు తోస్తుంది. ఇక కృష్ణశాస్త్రిగారి రెండో వాహిని ఇంగ్లీషు విద్యాసంస్కారం. ముఖ్యంగా బ్రహ్మర్షినాయుడిగారి వద్ద అధ్యయనం చేసిన తీరు., ఇంగ్లీషు రొమాంటిక్ కవిత్వం వైపు కృష్ణశాస్త్రిని ఆకర్షించింది. రొమాంటిక్ ఉద్యమం వ్యక్తిస్వేచ్ఛ ప్రాతిపదికగా తీసుకొంది. వ్యక్తి స్వేచ్ఛ అంటే మనిషి తన స్వధర్మాన్ని వ్యక్త పరచగలగడమే. ప్రేమా, ప్రకృతిలో తాదాత్మ్యమూ అన్ని ఒక్కటే, వేరు కావు. ఇవి రెండూ కృష్ణశాస్త్రిగారి కవితాప్రస్థానంలో ముఖ్యాంశాలు.

*కృష్ణపక్షములోని* తొలిగేయము *ఆకులోఆకునై* అన్నది కవి ప్రకృతి ప్రీతిని ప్రతిబింబిస్తుంది. ఇది మాత్రా చందస్సులో సాగినరచన.

**ఆకులో ఆకునై పూవులో పూవునై**
**కొమ్మలో కొమ్మనై నును లేత రెమ్మనై**
**ఈ యడవి దాగిపోనా – ఎట్లైన**
**నిచటనే యాగిపోనా?**

అంటూ కవి ప్రకృతిలో లీనం కావాలన్న ఆకాంక్షను వ్యక్త పరుస్తాడు. *అన్వేషణ* అన్న ఖండిక కృష్ణశాస్త్రి కవితా హిమన్నగములో మహోన్నత గౌరీశంకర శిఖరం. ఈ ఖండికలో ఆయన అత్యున్నత, భావనాపటిమ, మహోజ్వల రచన సుష్మ కవితా విహాయస వీధుల్లో స్వేచ్ఛా విహారం చేస్తుంది. ఈ ఖండిక కంద పద్యంతో ప్రారంభమవుతుంది. అర్థరాత్రి యమునా తీరంలో కటికచీకట్లో తమాల వృక్షాల నీడల్లో నడుస్తున్న గోపికను మరొక స్త్రీ ఈ విధంగా ప్రశ్నిస్తుంది.

**తలిరాకు జొంపముల సం**
**దులత్రోవల నేల వాలు తుహినకిరణ కో**
**మల రేఖవొ! పువుదీవవొ!**
**వెలదీ, యెవ్వతెవు నీప విటపీవనిలోన్?**

పై పద్యంలో గోపికను చంద్రరేఖతో పోల్చడం సంప్రదాయ సిద్ధం, కాని తలిరాకు జొంపముల సందుల త్రోవ నేల వ్రాలు చంద్రరేఖతో పోల్చడమే విశిష్టమైన భావన. ఇది గోపిక సౌందర్య మూర్తిని ఉజ్వలంగా, చైతన్య మూర్తిగా తీర్చడమే కాకుండా, ఆమె ఆటంకాన్ని అధిగమించి అవకాశాన్ని కల్పించుకుని అన్వేషణపథంలో సాగడాన్ని స్ఫురింపజేస్తుంది. ప్రశ్నిస్తున్న వ్యక్తి గోపికను ఇంకా ఇలా అడుగుతుంది.

**కారుమొయిళ్ళ కాటుక పొగల్**
**వెలిగ్రక్కు తమాలవాటి నే**
**దారియు కానరాదు, నెలతా!**
**యెటువోయెద వర్థరాత్రి – వి**
**స్ఫార విలోచ నాంధ తమసమ్ముల**
**జిమ్ముచు, వేడి వేడి ని**
**ట్టూరుపులన్ నిశీథ పవ నోర్మి**
**వితానము మేలుకొల్పుచున్?**

తమాల వాటిక అర్థరాత్రి చీకటి యొక్క నల్లదనాన్ని ఎక్కువ చేస్తుంది. దానికి ఉపమానంగా చెప్పబడ్డ "కారుమొయిళ్ళ కాటుక పొగలు మూడు ఉపమానాల మిశ్రణ. కారు మొయిళ్ళకూ, కాటుక పొగలకూ పరస్పర సంబంధము లేదు. అయితే, మూడింటి యొక్క నల్లదనం కలిసి మరింత దట్టంగా తమాల వాటిక నల్లదనాన్ని పాఠకుల భావనలో నిలుపుతాయి. ఈ విధంగా కవి సహృదయుల హృదయాల్లో మధుర విరహాగ్నిని మేల్కొల్పుతాడు.

**అది శరద్రాత్రి; శీత చంద్రాత పాంత**
**రాళ రమణీయ రజత తల్పంబునందు**
**చల్లగా నిద్రవోవు వ్రేపల్లెవాడ**
**సకల గోపాల గోపికా జనముతోడ.**

ఇది గోపిక యొక్క ప్రత్యుత్తరంలో ప్రశాంతతను స్ఫురింపజేస్తుంది. గద్యంలాగా అన్వయ కఠినత లేక, సాగిన రచనా విన్యాసం పాఠకుని హృదయంలో క్రమంగా జాగృతం కావడాన్కి ఉపకరిస్తుంది. ఈ విధంగా కవితాఖండిక

**End of Preview.**

**Rest of the book can be read @**

**[http://kinige.com/book/Misimi+November+2014](http://kinige.com/book/Misimi+November+2014)**

* * *